
FOCUS TV
TELUGU
అనునిత్యం - ప్రజా పక్షం
తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై గళం
విప్పుతూ అనుక్షణం ప్రజాపక్షం ఉంటూ అతికొద్ది
కాలంలోనే ప్రజాదరణ పొందిన ఫోకస్ టీవీ తెలుగు న్యూస్ ఛానల్
యజమాన్యానికి రిపోర్టర్లకు వీక్షకులకు పాలకుర్తి నియోజకవర్గం
ప్రజలకు ఫోకస్ టీవీ 3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ANNIVERSARY CELEBRATIONS
3rd
ANNIVERSARY
మూడవ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
గౌ॥ శ్రీమతి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి
పాలకుర్తి నియోజకవర్గం
కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ
గౌ॥ శ్రీమతి హనుమండ్ల యశస్విని రెడ్డి
పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే
పాలకుర్తి నియోజకవర్గం - కాంగ్రెస్ పార్టీ

## యువత దేశాభివృద్ధికి ఆలోచించాలి..

- డ్రగ్స్‌కి దూరంగా వుండాలి
- పాలకుర్తి మండలం కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సే నో టూ డ్రగ్స్ అవగాహన సదస్సు, భారీ ర్యాలీ
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి

3వ పేజీలో..



www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

గురువారం 23, జనవరి 2025 | పేజీలు: 04








# పాలకుర్తిలో పరామర్శలు.. పలకరింపులు..

# సభలు.. సమావేశాలు

## ప్రజల కష్టల సుఖాలు తెలుసుకోవడం.. యోగక్షేమాలు అడగడం..

## నిత్యం బిజీగా ఝాన్సీరెడ్డి, యశస్వినిరెడ్డి - కాంగ్రెస్‌లో సందడి వాతావరణం

(నేటి ఫోకస్‌న్యూస్), తొర్రూర్/పాలకుర్తి-జనవరి 22:

**పాలకుర్తి నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్** ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రతి గడప తడుతున్నారు. కాంగ్రెస్ బలోపేతానికి అటు అభివృద్ధి పనులు, ఇటు సభలు, సమావేశాలతో నియోజకవర్గం సందడిగా మారుతుంది. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే ఇంత ఓర్పుతో తిరుగుతూ.. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించిన పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. నిత్యం ప్రజలతో మమేకమై పారదర్శకంగా పనులు చేయటం సంతోషంగా ఉందని నియోజకవర్గంలో ఉందంటున్నారు. మరి ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పార్టీలకు అతీతంగా పారదర్శంగా ఎంపిక చేయుటకు అధికారులకు స్వేచ్ఛ ఇవ్వడంతో పాటు ఎక్కడ ఎలాంటి పొరపొచ్చలు రాకుండ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మిగతా 2లో..

# అవినీతి, అక్రమాలపై 'ఫోకస్'!

FOCUS TELUGU TV

## అనతికాలంలోనే ప్రజల ఆదరణ

- నిజాల నిగ్గుతేల్చేందుకు ఎక్కుపెట్టిన బాణం
- మెజార్టీ ప్రజల గొంతుకై నాల్గవ వసంతంలోకి అడుగుపెడుతోన్న ఫోకస్ టీవీ తెలుగు న్యూస్ ఛానల్




హైదారాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 23:

**2022 జనవరి నెలలో తెలంగాణ రాష్ట్ర** రాజధాని నగరంలో మాంకాళి తరుణ్ సంపాదకత్వంలో పురుడుపోసున్న ఫోకస్ టీవీ తెలుగు న్యూస్ ఛానల్ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకొని నాల్గవ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా సంతోషిస్తున్నాం.ఇప్పటి వరకు ప్రజలు,అన్నిపార్టీల నాయకులు అధికారులు ఆధరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఎప్పటిలాగే మీరు ఆధరాభిమానాలు చేపాలని కోరుతున్నాం. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ డిజిటల్ మిడియా ప్రస్తుత కాలంలో వేగవంతంగా పనిచేస్తుంది.ఆదిశలో మారుతున్న కాలానికి అనుగుణంగా మీడియా రంగం కూడ కొత్త ఒరవడితో ఫోకస్ టీవీ తెలుగు న్యూస్ ఛానల్ సిబ్బంది సమిష్టి కృషి రెట్టించిన ఉత్సహంతో మరింత పనిచేస్తుందని, మాటిస్తున్నాం. ఎప్పటికప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు, మిగతా 2లో..










# పాలకుర్తిలో పరామర్శలు.. పలకరింపులు



(మొదటిపేజీ తరువాయి..)

జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. అర్హుల్కైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇంటి పథకం వర్తిస్తుందని, ఇండ్లు లేని పేదల ఇంటి కల నెరుతుందని వారు అందరికి భరోసా ఇస్తున్నారు. మొదటగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకునే స్తోమమతలేని వారిని గుర్తించి వారికి దశల వారిగా డబ్బులు వచ్చేలా కృషి చేస్తామని, అలాగే ఇంటి స్థలం లేనికి రెండవ దఫాలో అర్హుల్కైన ప్రతి వారికి ఇండ్లు నిర్మించి ఇచ్చేల కృషి చేస్తామని, ఎవరు అధ్కైర్య పడవద్దని, ప్రతిపక్షాలు, ఓర్వలేని కొందరు చెప్పే మాటలు నమ్మవదని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలియజేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని కొందరు మధ్య దళారీలు చెప్పే మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని, ఎలాంటి అనుమానాలు ఉన్నా మీరే స్వయంగా వచ్చి తెలుసుకోవాలని వారు అంటున్నారు. మరో పక్కా త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అన్ని గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లను గెలిస్తే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతాయని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిలు కోరుతున్నారు.














# అవినీతి, అక్రమాలపై 'ఫోకస్'

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలు ఏమి కోరుకుంటున్నారో?... ప్రభత్వ పథకాలు వారికి ఏమేరకు అందుతున్నాయో.. ఆధారాలతో ప్రజల క్షేణాలలో ముందుంచుటకు ఫోకస్ టీవీ తెలుగు న్యూస్ ఛానల్ ముందు వరుసలో ఉంటుంది, గతంలో మాదిరగా ఎక్కడ్కైన అవినీతి అక్రమాలు జరిగినా... ఎవరైన భూకబ్జాలకు పాల్పడిన మా ఫోకస్ టీవీ ఛానల్ బృందంతో నిర్భయముగా వెలికి తీసి ప్రచారాలు చేస్తు ప్రజలకు తెలియజేస్తామని మాటిస్తున్నాం. ఎప్పటి లాగే మీ ఆధరాభిమాలు ఉంటాయని కోరుకుంటున్నాం

– మాంకాలి తరుణ్
ఫోకస్ టీవీ తెలుగు న్యూస్ ఛానల్
చైర్మన్–చీఫ్ ఎడిటర్,





## అచ్చంపేట తాలూకాస్థాయి క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన మన్ననూర్ ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్

**అచ్చంపేట. (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–జనవరి 22:**

నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో నిర్వహించిన తాలూకా స్థాయి క్రికెట్ పోటీలను మన్ననూర్ ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది. ఈ క్రికెట్ టోర్నమెంట్లో అచ్చంపేట తాలూకల్లో ఉన్నటువంటి 50 చెట్లు పాల్గొనగా ఫైనల్ గా అచ్చంపేట ప్రేమ్ క్రికెట్ క్లబ్ మరియు మన్ననూర్ ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ తలబడగా ఫైనల్ విజేతగా మన్ననూర్ ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ మొదటి స్థానం సాధించగా రెండో స్థానంలో అచ్చంపేట ప్రేమ్ క్రికెట్ క్లబ్ విజయం సాధించడం జరిగినది. ఈ సందర్భంగా మొదటి స్థానం సాధించిన మన్ననూర్ ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ కు 30 వేల రూపాయలను నగదు బహుమతి తో పాటు సేల్డ్ అందజేసిన మాజీ సర్పంచ్ నినాబాద్ శ్రీరామ్ నాయక్, అదేవిధంగా రెండో స్థానంలో నిలిచిన అచ్చంపేట ప్రేమ్ క్రికెట్ క్లబ్ కు 15వేల రూపాయలను అందించిన అజ్మత్ మరియు టోర్నమెంట్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా రవి నిలిచారు. ఈ సందర్భంగా ఏ ఒక్క టోర్నమెంట్ మేనేజ్మెంట్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అనూప్ కుమార్ రవి కేశవులు నిఖిల్ పాల్గొనడం జరిగినది.

## కొమరవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్

**ఫోకస్ న్యూస్, (ఓల్డ్ బోయిన్ పల్లి/కంటోన్మెంట్)–జనవరి 22:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రజలందరిపై కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన కొమరవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, అంజయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి, వెంకటేష్ యాదవ్, మాధవరావు యాదవ్, రమేష్, కార్తీక్. తదితరులు మల్లన్నస్వామిని దర్శించుకున్నారు.









# యువత దేశాభివృద్ధికి ఆలోచించాలి







**పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)–జనవరి 22:**

మండలం కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు 'సే నో టూ డ్రగ్స్' పేరుతో భారీ సదస్సును నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హను మాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ, సమాజంపై కలిగే దుష్ఫలితాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ముమ్మందు యువత డ్రగ్స్ వైపు మళ్ళకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, యువతలో అవగాహన పెంపొందించడం లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "సే నో టూ డ్రగ్స్" అనేది కేవలం నినాదం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి జీవితంలో వాస్తవంగా పాటించాల్సిన ఒక సామాజిక బాధ్యతగా మలచాలని ఎమ్మెల్యే యశస్విని అన్నారు. యువత, విద్యార్థులు తమ జీవితాల్లో మంచి లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి సాధన కోసం కృషి చేయాలని, సీఎం రేవంత్ రెడ్డి కూడా డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నారు. అలాగే సమాజంలో అందరి బాధ్యతగా డ్రగ్స్ లేని తెలంగాణను నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, నేరప్రవృత్తి పెరిగే ప్రమాదాలు ఉన్నాయి అన్నారు. పాలకుర్తిలో డ్రగ్స్ నివారణకు మనమంతా పూనుకోవాలని అన్నారు. యువత మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తే ఇలాంటి తప్పుడు దారిలోకి వెళ్లొద్దు అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక చర్యలను మరింత ఉద్ధతరం చేసి, శాశ్వతంగా ఈ సమస్యను నిర్మూలించడానికి ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ఆత్మీయ అతిథులుగా హాజరైన ఎక్సైజ్ డీఎస్పీ, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ ద్వారా జరిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా అంతకముందు నిర్వహించిన భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ర్యాలీలో వేలాది మంది విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో ముందుకు సాగారు. ర్యాలీ ద్వారా ప్రజల్లో డ్రగ్స్ వ్యతిరేక పోరాటం మీద చైతన్యం కలిగించారు. కార్యక్రమంలో డ్రగ్స్ నివారణకు సంబంధించిన పోస్టర్లు, బొమ్మలు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ చైర్మెన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కొడకండ్ల, పాలకుర్తి మార్కెట్ చైర్పర్సన్లు, పోలీస్ అధికారులు, తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ విద్యార్థులు,నాయకులు,యూత్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా ఎక్సైజ్ శాఖ దాడులు

### – మహిళపై కేసు నమోదు

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–జనవరి 22:**

నిషేధం మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాలతో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్. యొక్క భాగంలో. మహబూబ్ నగర్ డిప్యూటీ కమిషనర్, శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి, నాగర్ కర్నూల్ డిపిఇడి, గాయత్రి మార్గదర్శకత్వం ఎస్ హెచ్ ఓ–అచ్చంపేట్, డీటీఫ్ వనపర్తి టీమ్ బుధవారం ఉదయం విస్తృతంగా దాడులు మన్ననూర్ గ్రామంలో నిర్వహించారు. 300 లీటర్ల నల్ల బెల్లం పానీయం.6 లీటర్ల సరాయి స్వాధీనం కలుసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఒక మహిళ ఇస్లావత్ బుజ్జి పై కేసు నమోదు చేయడం జరిగింది.అదేవిధంగా సాయంత్రం బిల్లకల్లు గ్రామం వాహన తనిఖీ నిర్వహించి, మోటార్ సైకిల్పై తరలిస్తున్న(6.75) లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సుర కృష్ణ తెలిపారు. ఈ తనికెల్లో ఎస్సై సురేష్ కుమార్ ఎస్సై కార్తీక్ మరియు ఎక్స్చేంజ్ సిబ్బంది పాల్గొనడం జరిగినది






## చెన్నారం గ్రామపంచాయతీ కార్యదర్శులు సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–జనవరి 22:**

నాగర్ కర్నూలు జిల్లా బలమూరు మండలం చెన్నారం గ్రామపంచాయతీలో విధులు సరిగా నిర్వహించడం లేదని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో గ్రామంలో చేపట్టిన గ్రామసభకు గ్రామపంచాయతీ కార్యదర్శి ముందుండి నిర్వహించవలసిన గ్రామసభకు గ్రామ పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్ గైహాజరు కావడంతో అదేవిధంగా గ్రామపంచాయతీలో ఇతర విశాలలోని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే కారణముతో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేయడం జరిగినది.

# అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి
# అందరం కలిసి పనిచేద్దాం



## - ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 22:**

అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అచ్చంపేట మున్సిపాలిటీలో ఉన్నటువంటి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి చెందుతుందని అచ్చంపేట శాసనసభ్యులు పిలుపునిచ్చారు అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాల్ చైర్మన్ గర్లపాటి శ్రీనివాసులు అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణం లోని వివిధ వార్డులో పెండింగ్ ఉన్న పనులను అసంపూర్తిగా నిలిచిపోయినటువంటి పనులకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలియజేస్తూ కౌసల్ కౌన్సిలర్లు తమ వార్డులో ఉన్నటువంటి సమస్యలను తన దృష్టికి తెచ్చిన లేదా మున్సిపాల్ చైర్మన్ గర్లపాటి శ్రీనివాసులు లేదా కమిషనర్ శ్యాంసుందర్ దృష్టికి తీసుకురావడం జరిగింది కావున వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ వారి నిధుల నుండి మున్సిపల్ అభివృద్ధికి నిధులను మంజూరు చేయడం జరిగినది. అదేవిధంగా ఎన్టీఆర్ మినిస్ట్రీయం మరియు ఆడిటోరియం మొదలైన భవనాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు దుష్టుల పెట్టుకొని పట్టణంలోని తాగునీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. కౌన్సిలర్లు ఆప్షనల్ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గువ్వల మల్లి గెలిస్తే అచ్చంపేటను అమ్ముకునే వాడు!

- మైలారం మైనింగ్‌కు ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఎలాంటి సంబంధం లేదు
- కుంద మల్లికార్జున్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 22:**



మాజి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గత 10 సంవత్సరల పాలనలో అచ్చంపేట ప్రాంతంలొ ఉన్నా వనరులను మొత్తం దోచు కున్నాడు మూడో సారి గెలిస్తే అచ్చంపేట ప్రాంతాన్ని బహుళ జాతి కంపెనీలకూ అమ్ముకునే వాడు అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు. అచ్చంపేట నియోజక వర్గంలో ఉన్న ప్రతీ గుడి దగ్గర, అడవులలో ఉన్నా గుప్త నిధులను తోవ్వుకొన్నాడనీ నల్లమలలో ఉన్న యురేనియం తవ్వకాలకు మాజీ ఎమ్మెల్యే గువ్వల సహకరించారు అనుకూలంగా లెటర్స్ ఇచ్చారనిఅని అన్నారు. మైలారం మైనింగ్‌కు కూడా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకారం తొనే అనుమతులు మంజూరు అయ్యాయి అని అన్నారు గువ్వల బాలరాజు ఏమి తెలియని అమాయకునీలా నటిస్తున్నాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నటన కు ఆస్కార్ అవార్డులు ఇవ్వాలని ఎద్దేవా చేసారు. మైలరమ్ మైనింగ్‌కు ఎమ్మెల్యే వంశీకృష్ణకి ఎలాంటి సంబంధం లేదు అని, ఈ ప్రాంత వాసిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారని. జిర్ణించు కోలేని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాటిని మానుకోవాలి అని అన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం: ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 22:**

రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా జనవరి 21 నుండి 24 వరకు నిర్వహిస్తున్న గ్రామసభలలో నిజమైన అర్హులైన లబ్ధిదారులకు ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో పథకాలు అందుతాయని అచ్చంపేట నియోజకవర్గం లోని అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు మరియు ఆరో వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలకు,అదేవిధంగా చారకొండ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అదేవిధంగా గ్రామ సభల్లో నిజమైన అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదు ప్రజా పాలనలో గ్రామసభల్లో అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అర్హులైన వారు గ్రామసభలలోని సంబంధిత శాఖ అధికారులకు దరఖాస్తు ఇవ్వవలసింది ఉంటుందని కాబట్టి ఈ యొక్క ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది.కావున అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు లబ్ధిదారులు అవగాహన కల్పిస్తూ నిజమైన లబ్ధిదారులకు అర్హులైన ప్రతి ఒక్కరు కూడా దరఖాస్తు చేయవలసిందిగా తెలియజేశారు హారోలను గుర్తించి జనవరి 26న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, చారకొండ మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-జనవరి 22:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఏవో భాస్కర్ అన్నారు. బుధవారం నాంచారి మడూరు గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ గ్రామ సభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు స్థానికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏవో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా నిలిచేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్యాం కుమార్, పంచాయతీ కార్యదర్శి బానోతు సతీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఢీకొండ మధు గౌడ్, మంద నరేందర్ రెడ్డి, బంగారి రమేష్, పింగిలి ఉష, వెంపటి సరోజన, పనికెర ఉపేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకై
# దరఖాస్తులు ఆహ్వానం

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-జనవరి22:**

2025-26 విద్యా సంవత్సరానికి గాను తొర్రూరు లోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పసునూరి వనజ తెలిపారు. ఐదో తరగతిలో 80 సీట్లకు గాను మైనార్టీ విద్యార్థులకు 60, నాన్ మైనారిటీలకు 20 సీట్లు కేటాయిస్తామన్నారు. 6 7 8 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు గాను మైనార్టీల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఇంటర్ ఫస్టియర్ లో ఎంపీసీ బైపిసి కోర్సులకు గాను 80 సీట్లకు దరఖాస్తులు కోరుతున్నామని, అందులో మైనార్టీలకు 60, నాన్ మైనారిటీలకు 20 సీట్లు దక్కుతాయన్నారు. ఫిబ్రవరి 10లోగా %ట్రైజా:7/ఎతీవఅం-ˉవశ్రీుఅస్త్రుఅు.ఎస్ప్ర.స్త్రశీఒ.ఱఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 7995057928 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.



## అర్హులైన ప్రతి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి

- పదర మండల స్పెషల్ ఆఫీసర్ ఫిరంగి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 22:**

నాగర్ కర్నూలు జిల్లా పదర మండలం వంకేశ్వరం గ్రామసభలో ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి, పదరా మండలం స్పెషల్ ఆఫీసర్ ఏం ఫిరంగి పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఈ గ్రామ సభలో రేషన్ కార్డు మరియు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మరియు ఇందిరా ఆత్మీయ భరోసా లకు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేశారు. గ్రామస్తులు ప్రజా ప్రభుత్వానికి సంబంధించిన పథకాల్లో సందేహాలను ఎమ్మార్వో సురేష్ ఆర్ ఐ శేఖర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రత్నం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికృష్ణ, జట్టప్ప, అనిల్, తదితరులు పాల్గొనడం జరిగినది.